క్లుప్తంగా

శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

నిజామాబాద్‌అర్బన్: మంచిర్యాల జిల్లాలో ఈ నెల 30, 31వ తేదీల్లో నిర్వహించే పీడీఎస్‌యూ రాష్ట్ర స్థాయి విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. యాభై ఏళ్లుగా విద్యా రంగ సమస్యలపై పీడీఎస్‌యూ పోరాటం చేస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు.

ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శన



డిచ్‌పల్లి: మండల పరిషత్ కార్యాలయంతోపాటు అన్ని గ్రామ పంచాయతీలలో ముసాయిదా ఓటర్ల జాబితాను గురువారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజ్‌వీర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే ఈ నెల 30వ తేదీ వరకు తెలపాలన్నారు. ఆయన వెంట ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ అసిస్టెంట్ రాకేశ్, టైపిస్ట్ ప్రియ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక




రాధాకిషన్,సాంబశివరావు

నిజామాబాద్ నాగారం: తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా నరేందర్, అధ్యక్షుడిగా రాధాకిషన్, కార్యదర్శిగా సాంబశివరావు, కోశాధికారిగా బాల దుర్గయ్య, ఉపాధ్యక్షులుగా గంగాధర్, మేరీ జార్జ్, ప్రసాద్ తదితరులు ఎన్నికయ్యారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌అర్బన్: అఖిల భారత రాష్ట్రీయ సైనిక్స్ మహాసంఘ్, తపస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వచ్చే నెల 1న నిర్వహించే 'మన పాఠశాల–మన ఆత్మగౌరవం' కార్యక్రమ పోస్టర్‌ను గురువారం డీఈవో అశోక్ ఆవిష్కరించారు. విద్యార్థులలో ఉన్నతమైన విలువలని పెంపొందించడానికి దేశవ్యాప్తంగా 15 లక్షల పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు బద్రీనాథ్ తెలిపారు. జిల్లాలో 700 పాఠశాలలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జిల్లా శాఖ సన్నాహాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి నరసయ్య, జక్రాన్‌పల్లి అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా వలంటీర్లను నియమించాలి

నిజామాబాద్ అర్బన్: ప్రమోషన్లతో ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న స్థానాల్లో డీఎస్సీ నిర్వహించే వరకు విద్యా వలంటీర్లను నియమించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్ గైక్వాడ్ తెలిపారు. ఆర్అండ్‌బీ అతిథి గృహంలో గురువారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అడ్డంకిగా మారిన జీవో నంబర్ 2ను వెంటనే రద్దు చేయాలని, 342 జీవోను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు మోతె సాయన్న, రాష్ట్ర కోశాధికారి నాంది సుశీల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ భూషణ్, కార్యవర్గసభ్యులు శివానంద్, శ్రీనివాస్, సాయిలు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	103,200	వెండి(కిలో)	1,22,500
22 క్యారెట్స్	95,275	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	60	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	40	80	దోసకాయ	20	40
దొండకాయ	40	80	ఆలుగడ్డ	20	40
చిక్కుడుకాయ	70	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	25	50	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	80	కరివేపాకు	40	80
మెంతికూర	40	80	చామగడ్డ	30	60
కొత్తిమీర	30	60	చిక్కుడుకాయ	30	60
పుదీనా	40	80	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	25	50			

–సుభాష్‌నగర్



న్యాల్‌కల్ రోడ్డులో జలమయమైన కాలనీ



పాత కలెక్టరేట్ వద్ద రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



ఎల్లమ్మగుట్ట ప్రాంతంలో వర్షపు నీటిని క్లియర్ చేస్తున్న అధికారులు



జిల్లా కేంద్రంలోని బ్యాంక్ కాలనీలోకి చేరిన వరద నీరు

ఇందూరు జలమయం

- చెరువులను తలపించిన లోతట్టు ప్రాంతాలు
- కోతకు గురైన రోడ్లు
- ఇళ్లలోకి చేరిన వరద
- మునిగిన పంట పొలాలు

సాక్షి నెట్‌వర్క్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇందూరు జలమయమైంది. నగరంలోని కంఠేశ్వర్, బస్టాండ్, రైల్వే స్టేషన్, ఆటోనగర్, అర్సపల్లి, చంద్రశేఖర్ కాలనీ, ముబారక్ నగర్, న్యాల్‌కల్ రోడ్డు, రోటరీ నగర్, దుబ్బ, గౌతంనగర్ ప్రాంతాలు జలమయంగా మారాయి. ధర్మపురి హిల్స్, మాలపల్లి ప్రాంతాల్లో భారీ వరద రావడంతో పలు కాలనీలు చెరువులను తలపించాయి. జిల్లా కేంద్రంలో 10 సెంటీ మీటర్ల వర్షం కురిసింది. కోర్టు చౌరస్తాలోని ప్రధాన రహదారిపై వర్షపునీరు భారీగా నిలిచింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు వరద నీటిని క్లియర్ చేశారు. నగరంలోని రైల్వే కమాన్, కాలూరు రోడ్డు, గౌతంనగర్, కంఠేశ్వర్ బైపాస్, కలెక్టరేట్ రోడ్డు, బోధన్ రోడ్డు, అర్సపల్లి తదితర ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ పర్యటించారు. ఎల్లమ్మగుట్ట చౌరస్తాలో నిలిచిపోయిన నీటిని డ్రెయినేజీలను శుభ్రం చేయించారు. ఖలీల్‌వాడీ, పోచమ్మగల్లి, వీక్లీమార్కెట్, హైదరాబాద్ రోడ్డు, ఎన్టీఆర్‌చౌరస్తా, సీపీ కార్యాలయం ఎదుట, రైల్వే కమాన్ మార్గంలో భారీగా నిలిచిపోయిన వర్షపు నీటిని మున్సిపల్ అధికారులు సిబ్బందితో క్లియర్ చేయించారు. మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవిబాబు, ట్రాఫిక్ సీఐ ప్రసాద్ ఉన్నారు.



సిరికొండ: కొండూర్ కప్పలవాగు వద్ద కొట్టుకుపోయిన రోడ్డు



అర్సపల్లి వద్ద బోధన్ రోడ్డు పై నిలిచిన వర్షపు నీరు



ధర్పల్లిలో తెగిపోయిన ముత్యాల చెరువు కట్ట



గడ్కోల్ వద్ద ఉధృతంగా పారుతున్న కప్పలవాగు



జలమయంగా మారిన గౌతంనగర్ కాలనీ



జిల్లా కేంద్రంలో వర్షపు నీటిని పరిశీలిస్తున్న కమిషనర్



ఇందల్వాయి: ఉధృతంగా ప్రవహిస్తున్న గౌరారం వాగు



వాడిలో ముంపునకు గురైన ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



జక్రాన్‌పల్లి: పడకల్‌లో అలుగుపై నుంచి పారుతున్న వరద



డిచ్‌పల్లి స్టేషన్ ఉర్దూ మీడియం పాఠశాలలో చేరిన వరద



ముల్లంగిలో ఇళ్లల్లోకి చేరిన వరద



రామడుగు ప్రాజెక్టులో వరద ఉధృతి



ధర్పల్లి దుబ్బాక వద్ద తెగిపోయిన రోడ్డు



ఇళ్లను ముంచెత్తిన కోనం చెరువు అలుగు నీరు



కొరట్‌పల్లి–మైలారం మధ్య ఉన్న వాగు వంతెనపై నుంచి ప్రవహిస్తున్న వరద



బర్దిపూర్‌లో నీటమునిగిన డంపింగ్ యార్డు



ధర్మారం(బి)లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం వద్ద బాధిత కుటుంబాలతో మాట్లాడుతున్న అధికారులు



ఉధృతంగా పారుతున్న మంచిప్ప పెద్దచెరువు



కోతకు గురైన వెంకట్‌రామ్‌నాయక్ తండా వెళ్లే రోడ్డు



బాధితులను పునారావాస కేంద్రాలకు తరలిస్తున్న రూరల్ తహసీల్దార్



గడ్కోల్‌లో కూలిపోయిన కోళ్ల ఫారం



మైలారంలో పొక్లెయిన్‌లో వెళ్తున్న మహిళలు



ఖానాపూర్ వంతెన వద్ద వరద ఉధృతిని పరిశీలిస్తున్న పోలీస్ అధికారులు

అన్ని విధాల ఆదుకుంటాం

- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- సీపీ సాయిచైతన్యతో కలిసి ముంపు గ్రామాల సందర్శన

ధర్పల్లి: భారీ వర్షాల వల్ల ముంపునగురైన గ్రామాలను అన్ని విధాలా ఆదుకుంటామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. ధర్పల్లి మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన గ్రామాలను గురువారం వారు సీపీ సాయి చైతన్యతో కలిసి సందర్శించారు. వరద ఉధృతి వల్ల ముత్యాల చెరువు తెగిపోవడంతో ధర్పల్లి మండలం వాడీ గ్రామంతోపాటు నడిమితండా, బీరప్ప తండాలు ముంపునకు గురయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే కలెక్టర్, సీపీతో కలిసి వాడి గ్రామాన్ని సందర్శించారు. సహాయక చర్యలపై అధికారులను ఆదేశించారు. వరద తాకిడికి గురైన ప్రాంతాలలో ఎమ్మెల్యేతో కలిసి పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. నీట మునిగిన పంట పొలాలు, తెగిపోయిన రోడ్లు, కూలిన విద్యుత్ స్తంభాలను పరిశీలించి వరద ఉధృతి తీవ్రతను అంచనా వేశారు. హొన్నాజీపేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ముంపు బాధితులకు కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే, కలెక్టర్ భరోసా కల్పించారు. కాగా, విద్యుత్, తాగునీటి వసతి వంటి సదుపాయాల పునరుద్ధరణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మరో 48 గంటలపాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసినందున అప్రమత్తంగా ఉండాలని ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలకు, పోలీసులకు సూచించారు. అంతకుముందు రామడుగు, లోలం గ్రామాల వద్ద లోలెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తున్న వరద నీటిని కలెక్టర్, సీపీలు పరిశీలించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా రాకపోకలను నిలిపివేయించారు. ఆర్డీవో రాజేంద్ర కుమార్, ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి, అధికారులు ఉన్నారు.

గణనాథుడికి ఘనమైన పూజలు



వినాయక్‌నగర్‌లోని హైందవ సేవ ఉత్సవ ఆధ్వర్యంలో..



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సిరికొండ/ నిజామాబాద్ రూరల్/ డిచ్‌పల్లి/ జక్రాన్‌పల్లి/ నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గణేశ్ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం గణేశ్ మండపాల్లో నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంతో పాటు సిరికొండ, నిజామాబాద్ రూరల్, డిచ్‌పల్లి, జక్రాన్‌పల్లి, ధర్పల్లి మండలాల్లో భక్తులు గణనాథులను ప్రతిష్ఠించి పూజలు చేపట్టారు. లండన్‌లో వినాయక చవితి ఉత్సవాలను ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నరేశ్ మెడిచెట్టి ఆధ్వర్యంలో 200 మంది సభ్యులతో ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ నగరంలోని 76వ రావూజీ వంజరి నవయువక్ గణేశ్ మండలి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చింతామణి ఉంగురాల రాజారామ్‌చే ఓం జెండా ఆవిష్కరణ చేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కరిపె రాజు, బొడుకం లడ్డు గంగాకిషన్, గంగోనె శ్రీనివాస్, దాయవార్ గంగాధర్, గంగోనే రాజు, అమందు వెంకటేశ్, రమేశ్ పాల్గొన్నారు.



సిరికొండ: చీమన్‌పల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



చంద్రనగర్‌లోని హరిహర కాలనీలో..



డిచ్‌పల్లి పీఎస్‌లో పూజలు చేస్తున్న ఎస్సై షరీఫ్



వాడిలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

సంక్షిప్తం

కబడ్డీ చాంపియన్‌షిప్ టీపీగా సాయిలు



నిజామాబాద్‌నాగారం: తెలంగాణ యువ కబడ్డీ చాంపియన్‌షిప్‌కు టెక్నికల్ అఫీషియల్స్ (టీపీ)గా ముప్కాల్‌కు చెందిన సాయిలు ఎంపికయ్యారు. ఈ నెల 30 నుంచి హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కబడ్డీ పోటీలు జరగనున్నాయి. సాయిలు ఎంపికపై జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు లింగయ్య, కే గంగాధర్ రెడ్డి హర్షం వ్యక్తంచేశారు.

ఉషూలో గోల్డ్ మెడల్

నిజామాబాద్ నాగారం: రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా సబ్ జూనియర్, జూనియర్ ఉషూ టోర్నీలో జిల్లాకు చెందిన మైరా ఫాతిమా గోల్డ్ మెడల్ సాధించినట్లు రాష్ట్ర ఉషూ కార్యదర్శి ఓమర్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలో ఫాతిమా పాల్గొని ప్రతిభచూపింది. ఫాతిమా స్థానిక పాఠశాలలో మూడో తరగతి చదువుతోంది.

మానవత్వం చాటిన 'పడకల్' ప్రజలు

జక్రాన్‌పల్లి: అనారోగ్యంతో మరణించిన వ్యక్తి అంత్యక్రియలను గ్రామస్తులంతా కలిసి నిర్వహించి మానవత్వం చాటారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం జామిడి గ్రామానికి చెందిన ముత్తెన్న(60) కుటుంబీకులు 30 ఏళ్ల క్రితం పడకల్‌లో స్థిరపడ్డారు. కొన్నాళ్ల తర్వాత భార్య, కొడుకు, కోడలు ఆదిలాబాద్‌కు వెళ్లగా, ముత్తెన్న మాత్రం ఇక్కడే అద్దెకు ఉంటూ చాకలి వృత్తి చేసుకుంటూ జీవనాన్ని కొనసాగించాడు. ముత్తెన్న బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని ఆదిలాబాద్‌కు తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో గ్రామస్తులు తలా కొంత చందాల రూపంలో జమచేసి, సంప్రదాయబద్ధంగా ముత్తెన్న అంత్యక్రియలు నిర్వహించారు.

విద్యుత్ అమరవీరులకు ఘన నివాళులు



మోపాల్: మండలంలోని తాడెం గ్రామంలో విద్యుత్ అమరవీరులకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వేల్పూర్ భూమయ్య,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అడిక రాజేశ్వర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సాయాగౌడ్, మాస్‌లైన్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

సీపీఎం కార్యాయంలో..

నిజామాబాద్ సిటీ: నగరంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో విద్యుత్ పోరాటంలో మృతి చెందిన వారి సంతాపసభ నిర్వహించారు. అమరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు, సుధాకర్, ఓమయ్య, నూర్జహాన్, కటారి రాములు, అనిత రాజు, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నగర కార్యదర్శి సుధాకర్, గణేశ్, న్యూడెమోక్రసీ నాయకులు మల్లికార్జున్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.